సాక్షి చిత్తూరు
ఆదివారం । 5 । ఫిబ్రవరి । 2023



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.54,500
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,300

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.72,000
రిటైల్ వెండి గ్రాము	రూ.74

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	33	17
తిరుపతి	32	18
తిరుమల	28	14
గూడూరు	33	19
నగరి	33	18



కిక్కిరిసిన కాణిపాకం

కాణిపాకం (యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. ఉదయం నుంచే పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో క్యూ కిటకిటలాడింది.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 9440901331 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే..

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
నగరి	రూ. 680/-	పలమనేరు	రూ. 850/-
గంగాధర నెల్లూరు	రూ. 575/-	కుప్పం	రూ. 865/-
చిత్తూరు	రూ. 935/-	పుంగనూరు	రూ.1,025/-
పూతలపట్టు	రూ. 640/-		

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

న్యూస్‌రీల్

అంతర జిల్లాల వాలీబాల్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ లత

కార్వేటినగరం: స్థానిక ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం అండర్-14 బాల, బాలికల అంతర జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎంపీపీ లత ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు బాబు, సురేష్ మాట్లాడుతూ పోటీలకు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి సుమారు 2 వందల మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు నరసరావుపేటలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ ధనంజయవర్మ, ఎంపీడీఓ మోహన్‌మురళీ, ప్రధానోపాధ్యాయిని వైవీ వసుమతీదేవీ పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచకుంటే చర్యలు



ఉపాధి సిబ్బందితో మాట్లాడుతున్న పీడీ గంగాభవానీ

నింద్ర : కూలీల సంఖ్య పెంచి ఉపాధి పనుల్లో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేయకుంటే చర్యలు తప్పవని డ్వామా పీడీ గంగాభవానీ హెచ్చరించారు. శనివారం నింద్ర క్లస్టర్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షించారు. పీడీ మాట్లాడుతూ వేసవి ప్రారంభమవుతున్నందున ఎక్కువమందికి పని కల్పించాలని ఆదేశించారు. ఉపాధి పథకం కింద నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. కూలీలకు డీబీటీ ద్వారా వేతనాలు చెల్లించేందుకు ఆధార్ సీడింగ్ అథంటికేషన్‌ను త్వరితగతిన చేయించాలని స్పష్టం చేశారు.

బిందు సేద్యానికి బాసట!

● మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



బండకిందపల్లెలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులతో మంత్రి పెద్దిరెడ్డి



డ్రిప్ పరికరాల పంపిణీని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల : బిందు సేద్యానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బండకింద పల్లె పంచాయతీలో 50 మంది రైతులకు రూ.61.45లక్షల విలువైన డ్రిప్ పరికరాలను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 4,935 మంది రైతులకు రూ.40.87 కోట్ల విలువైన బిందు పరికరాలను 90శాతం రాయితీపై అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పీడీ మధుసూదన్‌రెడ్డి, ఏపీడీ రమణారెడ్డి, ఉద్యానశాఖ అధికారి సంతోషికుమారి, ఎంపీఏఓ గాయత్రి , ఏఓ సుధారాణి, ఏఈఓ ఖాదర్‌బాషా, సచివాలయ సహాయకులు శ్రావణి, నర్మద, సుజాత, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు

పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి సొంత మండలం బొమ్మయ్యగారిపల్లె, బండకిందపల్లె పంచాయతీ ఫజులుపేట, సర్వర్‌పేట గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి టీడీపీలో గుర్తింపు లేదని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోనే ముస్లిం మైనారిటీల సంక్షేమం సాధ్యమని తెలిపారు. టీడీపీనాయకులు ముస్లింలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు కోటా వెంకటరమణ, అన్వర్ బాషా, డాక్టర్ శ్రీనాథ్, కుమార్, విజయభాస్కర్ రెడ్డి, సురేంద్రరెడ్డి, కిషోర్, రఫీ, సలీం, షౌకత్ పాల్గొన్నారు.



మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఫజులుపేట టీడీపీ నేతలు

కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి షోకాజ్



సమీక్షిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు కలెక్టరేట్ : కుప్పం పీఈఎస్ ఆస్పత్రి యాజమాన్యం తీరుపై కలెక్టర్ హరినారాయణన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే షోకాజ్ నోటీస్ జారీ చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో 2022 ఏప్రిల్ నుంచి 2023 జనవరి వరకు జిల్లావ్యాప్తంగా జరిగిన ప్రసూతి మరణాలపై వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కుప్పం పీఈఎస్ ఆస్పత్రిలో జనవరి 10వ తేదీన పసికందు మరణించిన ఘటనపై ఆరా తీశారు. డబ్బులు కట్టించుకుని కూడా సక్రమంగా వైద్యం అందించకపోవడంపై మండిపడ్డారు. మొత్తం ఘటనపై విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. పీఈఎస్ ఆస్పత్రిపై తరచుగా ఫిర్యాదు వస్తున్నాయని, ప్రజారోగ్య పరిరక్షణలో అలసత్వం వహిస్తే సహించమని స్పష్టం చేశారు.

పేదలు.. పెత్తందార్లకు మధ్యే ఎన్నికలు

● డిప్యూటీ సీఎం నారాయణస్వామి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

పెనుమూరు (కార్వేటినగరం): రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు పేదవారికి, పెత్తందారులకు మధ్యే జరుగుతాయని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం పెనుమూరు మండలంలోని దాసరిగుంటలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో పేదలందరూ జగనన్న పక్షాన ఉంటారని, అవినీతి, బినామీ, దోపిడీదారులంతా చంద్రబాబు వైపు ఉంటారన్నారు. పాదయాత్ర చేయడానికి ఒక్క వైఎస్సార్ కుటుంబానికే అర్హత ఉందని, వారు ప్రజల కోసం పాదయాత్రలు చేస్తారన్నారు. బినామీల కోసం లోకేష్ పాదయాత్రలు చేస్తున్నారని అన్నారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి చేసిన పాదయాత్రలో జన ప్రభంజనాన్ని చూసి మీ తండ్రీ కొడుకులకు మూర్ఛ రాలేదా అని లోకేష్‌ను ప్రశ్నించారు. బంగారుపాళెం నిర్వహించిన మీ పాదయాత్రలో ఓ మహిళ మాట్లాడుతూ జగనన్న వస్తే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని మీకు చెప్పలేదా అని ప్రశ్నించారు. అర్ధజ్ఞాని లోకేష్ మీకు జ్ఞానం కావాలంటే రాజ జ్ఞానాన్ని బోధిస్తానని డిప్యూటీ సీఎం చురకలంటించారు. జనం లేకుండా పాదయాత్ర చేస్తున్న ఏకైక మూర్ఖుడు లోకేష్ అని ఎద్దేవా చేశారు. ఆయన పాదయాత్రకు డబ్బులు, బిర్యానీ ప్యాకెట్లు అందించి, మద్యం సరఫరా చేసి జనాన్ని తీసుకొస్తున్నారని, అయితే అందరినోటా మళ్లీ కాబోయే ముఖ్యమంత్రి జగనన్న అని వినిపిస్తోందని చెప్పారు.

మరింత అప్రమత్తంగా వైద్యసేవలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్, హాజరైన వైద్యాధికారులు, సిబ్బంది

చిత్తూరు కలెక్టరేట్ : ఆస్పత్రులకు వచ్చే రోగులకు మరింత అప్రమత్తంగా వైద్యసేవలందించాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, శిశువుల ఆరోగ్య పరిస్థితి మేరకు ఇతర ఆస్పత్రులకు రెఫర్ చేయాలని సూచించారు. చికిత్సకు వచ్చేవారికి కాలయాపన చేయకుండా వైద్యం అందించాలన్నారు. వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా ఆధునిక పరికరాలు, అత్యాధునిక మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో గర్భిణుల ఆరోగ్య స్థితిగతులపై ఏఎన్‌ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. సుఖప్రసవం జరిగి తల్లీబిడ్డ క్షేమంగా ఉండేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేయాలని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ ప్రకాశం, డీసీహెచ్‌ఎస్ నాయక్, డీఐఓ రవిరాజు, ఐసీడీఎస్ పీడీ నాగశైలజ పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్స్ చెన్నై
Apollo HOSPITALS
డా॥ K.N. రెడ్డి
M.D.,D.M., FCCP,FICC, చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్
ఛాతి నొప్పి, ఒత్తిడి, మధుమేహం, శ్వాస ఆడకపోవుట, అధిక కొలెస్ట్రాల్, సెరెబ్రల్ జీవనశైలి, అధిక రక్తపోటు, ఊబకాయం, గుండెపోటు యొక్క కుటుంబ చరిత్రతో బాధపడే రోగులు ప్రయోజనం పొందవచ్చును.
తేది : 11-02-2023
తేది : 12-02-2023
అపోలో క్లినిక్
17-111, సుందరయ్యర్ స్ట్రీట్, చిత్తూరు - 517001.
Contact: 08572 - 222888 9177511066

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న దేవానందరెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర పాఠశాల విద్య పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి తెలిపారు. శనివారం డీఈవో కార్యాలయంలో తనిఖీ చేపట్టారు. పదోతరగతి పరీక్షల నిర్వహణకు చేపట్టిన కసరత్తును ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుంచి 18 వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6.20 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. సుమారు 3,300 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో 22 వేల మంది విద్యార్థులకు గాను 115 కేంద్రాలను ఎంపిక చేసినట్లు వివరించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో డెస్కులు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి పరీక్షకు రెండు మూడు రోజులు వ్యవధిని షెడ్యూల్‌లో ఇచ్చామన్నారు. భౌతిక శాస్త్రం, జీవశాస్త్రానికి సంబంధించి ఒకే ప్రశ్నాపత్రం ఉంటుందని వెల్లడించారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గురుస్వామిరెడ్డి, సమగ్రశిక్ష శాఖ ఏఎంఓ గుణశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

www.asterhospitals.in
ఆరోగ్య సంరక్షణలో ఒక వినూత్నశకం ప్రారంభం!
ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్
150 పడకల హాస్పిటల్, ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలు, నిపుణులైన డాక్టర్లు, ప్రతి రోగిపై ప్రత్యేక శ్రద్ధ
ప్రారంభోత్సవం
5 ఫిబ్రవరి, 2023 | ఉదయం 10 గంటలకు
ముఖ్య అతిథులు
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారు — ఇంధనం, అటవీ, పర్యావరణం సైన్స్ & టెక్నాలజీ, మైన్స్, జియాలజీ మంత్రివర్యులు
శ్రీ కె. నారాయణ స్వామి గారు — ఉప ముఖ్యమంత్రి ఎక్సయిజ్, కమర్షియల్ టాక్స్ మంత్రివర్యులు
శ్రీమతి ఆర్. కె. రోజా గారు — పర్యాటక, సాంస్కృతిక యువజనాభివృద్ధి మంత్రివర్యులు
గౌరవ అతిథులు
శ్రీ మద్దిల గురుమూర్తి గారు — పార్లమెంట్ సభ్యులు తిరుపతి
శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారు — పార్లమెంట్ సభ్యులు రాజంపేట
శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు — ఎం.ఎల్.ఏ., చంద్రగిరి టి.యు.డి.ఏ., టి టి డి బోర్డ్ సభ్యులు
శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి గారు — ఎం.ఎల్.ఏ., తిరుపతి టి టి డి బోర్డ్ సభ్యులు
శ్రీ బియ్యపు మధుసూధన్ రెడ్డి గారు — ఎం.ఎల్.ఏ., శ్రీకాళహస్తి చిత్తూరు జిల్లా
శ్రీ కొరముట్ల శ్రీనివాసులు గారు — ఎం.ఎల్.ఏ., కోడూరు కడప జిల్లా
శ్రీ చింతల రామచంద్ర రెడ్డి గారు — ఎం.ఎల్.ఏ., పీలేరు చిత్తూరు జిల్లా
శ్రీ కోనేటి ఆదిమూలం గారు — ఎమ్మెల్యే, సత్యవేడు చిత్తూరు జిల్లా
శ్రీ పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి గారు — ఎం.ఎల్.ఏ., తంబళ్లపల్లి చిత్తూరు జిల్లా
శ్రీ మేడ మల్లికార్జున్ రెడ్డి గారు — ఎం.ఎల్.ఏ., రాజంపేట కడప జిల్లా
డా. బి. ఆర్. శిరీష యాదవ్ గారు — మేయర్ తిరుపతి
శ్రీ కె. వెంకట రమణా రెడ్డి గారు — కలెక్టర్, తిరుపతి
శ్రీ పరమేశ్వర రెడ్డి గారు — ఐ.పి.ఎస్. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతి
డా. యు. శ్రీహరి గారు — జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తిరుపతి
డా. హరి కృష్ణ గారు — ఐ.ఎం.ఏ. అధ్యక్షులు చిత్తూరు
Aster NARAYANADRI HOSPITAL
రేణిగుంట రోడ్, తిరుపతి +91 77998 10108
We'll Treat You Well

7 దేశాలు | 698 సదుపాయాలు | 30 హాస్పిటల్స్ | 121 క్లినిక్‌లు | 421 ఫార్మసీలు | 121 ల్యాబ్‌లు

జనారణ్యంలోకి దుప్పి



కోట: జనారణ్యంలోకి వచ్చిన చుక్కల దుప్పిని స్థానికులు ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన సంఘటన శనివారం కోట మండలంలోని రాజుపాళెంలో చోటుచేసుకుంది. దుప్పిని కుక్కలు తరుముకోవడంతో గ్రామంలోని రచ్చబండ వద్దకు రాగా స్థానికులు రక్షించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుకన్యకు దుప్పిని అప్పగించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
పాకాల శాఖ-02772, పాకాల, తిరుపతి జిల్లా.

స్వాధీనత ప్రకటన
Under Rule 8(1) and (2) (స్థిరాస్తి కొరకు)

ఖాతా నెంబ: 33682294465 (కెచ్.టి.ఎల్) & 39931204744 (హోమ్ టాప్-అప్)

...తేది.24.11.2022 నాటికి రూ.17,67,145/- ... తేది.25.11.2022 ...

ఋణగ్రహీత : శ్రీ పురం శ్రీహరి, తండ్రి : వి. గురప్ప.
డి.నెం.6-60, తెల్లగుండ్లపల్లి (గ్రామం), నాంపల్లి (పోస్ట్), ఐరాల (మం), చిత్తూరు జిల్లా-517130

...తేది.24.11.2022 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది. ...

...తేది.30.01.2023 న ... స్వాధీనత ...

...తేది.24.11.2022 నాటికి రూ.17,67,145/- ... భారతీయ స్టేట్ బ్యాంక్, పాకాల శాఖ, పాకాల, తిరుపతి జిల్లా ...

తేది : 30.01.2023 సం/-అధీకృత అధికారి,
ప్రదేశం : పాకాల భారతీయ స్టేట్ బ్యాంక్, పాకాల శాఖ

స్వార్థ చింతన విడనాడాలి

- వ్యాసాశ్రమ పీఠాధీశులు సద్గురు పరిపూర్ణానందగిరి స్వామి
- ఏర్పేడు వ్యాసాశ్రమంలో ఘనంగా 86వ అఖండ గురుపూజోత్సవాలు



పూజలందుకుంటున్న సద్గురు పరిపూర్ణానందగిరి స్వామి

రేణిగుంట, ఏర్పేడు: అన్ని జీవుల్లోకెల్లా మానవ జన్మ ఉత్కృష్టమైనదని, విశ్వ మానవాళి స్వార్థ చింతనను విడనాడాలని ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధీశులు సద్గురు పరిపూర్ణానందగిరి స్వామి అన్నారు. 86వ అఖండ గురుపూజ మహోత్సవాల్లో భాగంగా శనివారం ఆశ్రమంలోని అధిష్టాన మందిరంలో శాస్త్రోక్తంగా స్త్రీల పూజ నిర్వహించారు. తొలుత ఆశ్రమ కల్యాగురుకులం విద్యార్థినులు, మహిళా భక్తులు స్వామివారిని పండరి భజనలు, కోలాటాల నడుమ అధిష్టాన మందిరానికి తీసుకొచ్చారు. ఆయన మందిరానికి చేరుకుని అక్కడ కొలువైన వ్యాసాశ్రమ వ్యవస్థాపకులు సద్గురు మళయాళస్వామి శ్వేతశిలా విగ్రహానికి పూలమాలలు వేసి పూజించారు. అనంతరం ఆశ్రమ విద్యార్థినులు, మహిళలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేదమంత్రాలను పఠిస్తూ సాధుపుంగవులు స్వామి వారికి పాదుకుల పూజ నిర్వహించారు. భక్తులు స్వామివారిని తులాభారం నిర్వహించి పుష్పకిరీటం ధరింపజేశారు. ఆశ్రమ ప్రాంగణమంతా విశేష పుష్పాలంకరణ, అరటి తోరణాలు కట్టి శోభాయమానంగా అలంకరించారు. అనంతరం పీఠాధిపతి మాట్లాడుతూ ప్రతిఏటా ఎంతో వైభవంగా నిర్వహించే గురు పూజలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వందలాది మంది భక్తులు రావడం సంతోషకరమన్నారు. దయగల హృదయమే భగవన్నిలయమన్న మళయాళ యతీంద్రుల దిశానిర్దేశాన్ని పాటిస్తూ ఆశ్రమాన్ని హైందవ సనాతన ధర్మవ్యాప్తికి కేంద్రబిందువుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. వ్యాసాశ్రమంలో 86 ఏళ్ల ఏటా అఖండ గురుపూజా మహోత్సవాలు జరుపుకోవడం దైవేచ్ఛని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి ఆశ్రమ విద్యార్థినులు ప్రదర్శించిన భక్తిరస సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శివరాం స్వామి, విమలానందస్వామి, ఆశ్రమ మేనేజర్ మన్యం అమరనాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన గూడ్స్

– తప్పిన ప్రమాదం



రేణిగుంట: రేణిగుంట రైల్వే స్టేషన్‌లోని సౌత్ క్యాబిన్ వద్ద శనివారం పట్టాలు మారుతున్న క్రమంలో గూడ్స్‌లోని రెండు బోగీలు పట్టాలు తప్పాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. తమిళనాడు రాష్ట్రం, వడిపట్టి నుంచి బిహార్ రాష్ట్రం, బాగలకీకోటకు ట్రాక్టర్ల లోడ్‌తో 25 బోగీలుతో వెళుతున్న గూడ్స్ రేణిగుంట రైల్వే స్టేషన్ సౌత్ క్యాబిన్ వద్దకు చేరుకుంది. ఈ క్రమంలో పట్టాలు మారుతుండగా ఇంజిను వెనుక వైపు ఉన్న మూడు, నాలుగు బోగీలు పట్టాలు తప్పి రాళ్లలో కూరుకుపోయాయి. వెంటనే అప్రమత్తమైన రైల్వే సాంకేతిక అధికారులు, సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని అర్ధగంట వ్యవధిలో గూడ్స్ రైలు చక్రాలను సరిచేశారు. ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా పునరుద్ధరించారు. రైల్వే డీఎస్పీ షేక్‌షాను ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సత్యవేడు శాఖ- 2793. తిరుపతి జిల్లా

స్వాధీనతా ప్రకటన(లాంఛనంగా)
రూల్ నెం.8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కోసం)

... 14.10.2022 ...

... రూ.3,25,953.00 + ... 14.10.2022 ...

... 19.12.2022 ... 31.01.2023 ...

... నెం.347/2010 తేది: 10.08.2010 ...

తేది:31.01.2023, ప్రదేశం: సత్యవేడు సం/- అధీకృత అధికారి,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యుదాఘాతంతో ఉపాధ్యాయుడి మృతి



చిట్టిబాబు(ఫైల్)

గంగాధరనెల్లూరు : మండలంలోని వీరకనెల్లూరు ఎస్సీ కాలనీలో విద్యుదాఘాతానికి గురై చిట్టిబాబు(42) అనే ఉపాధ్యాయుడు శనివారం మృతి చెందారు. వివరాలు.. వెదురుకుప్పం మండలం దేవళంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న చిట్టిబాబు తన ఇంట్లోని బాత్‌రూమ్‌లో స్విచ్‌బోర్డుకు మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే కుటుంబసభ్యులు చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసమూర్తి తెలిపారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై హత్యాయత్నం



బాధితుడు రాజప్ప

గుడుపల్లె : మండలంలోని అనగర్లపల్లెలో రాజప్ప అనే వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు చంద్రశేఖర్ కత్తితో దాడిచేసి గాయపరిచాడు. వివరాలు.. ఇటీవల లోకేష్ పాదయాత్ర సందర్భంగా జనం తరలింపు విషయంలో రాజప్ప, చంద్రశేఖర్ గొడవపడ్డారు. ఈక్రమంలో శనివారం రాజప్పకు చెందిన దూడ చంద్రశేఖర్ పొలంలో మేతకు వెళ్లింది. దీంతో ఆగ్రహించిన చంద్రశేఖర్ కత్తితో రాజప్పపై దాడి చేశాడు. రాజప్ప చేయి అడ్డుగా పెట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. పాత గొడవను దృష్టిలో ఉంచుకుని తనపై హత్యాయత్నం చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కీర్తి న్యూరోలో విజయవంతంగా పక్షవాత చికిత్స



చికిత్స పొందిన శాంతమ్మతో డాక్టర్ కీర్తి

తిరుపతి తుడా : తిరుపతి–కరకంబాడి రోడ్డులోని కీర్తి న్యూరో అండ్ ఎమర్జెన్సీ ఆస్పత్రిలో 80 ఏళ్ల మహిళకు పక్షవాత చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్టు డాక్టర్ కీర్తి తెలిపారు. శ్రీకాళహస్తికి చెందిన కె.శాంతమ్మకు రెండోసారి పక్షవాతం తీవ్రస్థాయిలో రావడంతో అత్యవసర చికిత్స కోసం చేర్పించారని తెలిపారు. దీంతో ఆమె గంటలోనే పూర్తిగా కోలుకున్నారని చెప్పారు. పక్షవాతం సోకిన గంటలోపు చికిత్స తీసుకుంటే పూర్తిగా వ్యాధి నయం చేయవచ్చని వివరించారు.

యువకుడి అరెస్ట్

చిల్లకూరు: జాతీయ రహదారిపై వెళుతున్న లారీలను నిలిపి డ్రైవర్లపై దౌర్జన్యం చేసి వారి నుంచి నగదు లాక్కెళ్లిన ఓ యువకుడిని శనివారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్టు పోలీసులు తెలిపారు. వారి కథనం.. చిల్లకూరు సమీపంలోని శారదానగర్ ప్రాంతానికి చెందిన వలిపి శీను ఈనెల 2వ తేదీన వరగలి క్రాస్ రోడ్డు ప్రాంతంలో ఓ లారీని నిలిపి డ్రైవర్‌పై బీరు బాటిల్‌తో దాడిచేశాడు. తర్వాత అతని నుంచి నగదు లాక్కెళ్లాడు. దీనిపై లారీ డ్రైవర్ ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS
■ RCA Edu Academy. All UG,PG, Tech Courses Admissions Open (B.Com, B.Sc, M.Com, MBA, B.Tech, M.Tech) Regular / Distance. ✆ 9652225990, 6301061771.

DIRECT FINAL YEAR
■ Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA,Regular/lateral entry.9381287629

Real Estate

FLAT FOR SALE
■ తిరుపతి పద్మావతి కళ్యాణమండపం ప్రక్కన నారాయణపురంలో2BHK(1524Sqft) ఈస్ట్ ఫేస్ గల ఫ్లాట్ కవర్డ్. ఇంటీరియస్‌తో కలిపి(57 లక్షలు)కార్‌పార్కింగ్. 9849612865, 9849612865.

■ పేరూరు గ్రామం నందు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ (1351 Sft, 1359 Sft, 1412 Sft) ఈస్ట్, వెస్ట్ ఫేస్‌లు అమ్మకమునకు కలవు. Sq.Feet Rs.4,000/-. ✆ 9908088817.

■ 2BHK & 3 BHK Flat for Sale in GO's Colony, Upadhyaya Nagar, Near Vaikuntapuram Arch, ✆ 86394 24003, 98664 09253.

■ కపిలతీర్థంకు అతి సమీపంలో తిరుపతి NGO's కాలనీలో New Appartment లో 2 BHK Flats అమ్మకానికి కలవు. (No Brokers Pls) సంప్ర: 630 461 0041.

■ 2BH flat for sale. మహిళా యూనివర్సిటీ ఉప్పరపల్లి మైయిన్‌రోడ్ gated కమ్యూనిటీ ఫ్లాట్స్ sft కాస్ట్:4500/-ఫస్ట్ 5కస్టమర్ offer :3999/- cont:అంజనాద్రి ప్రాజెక్ట్ :9063376473.

HOUSE FOR SALE
■ చిగురువాడలో నూతనంగా నిర్మిస్తున్న 36x45=45 అం.లు గల విస్తీర్ణంగల వెస్ట్‌ఫేస్ తుడా అప్రూవల్ గల ఇల్లు అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు. ✆ 99084 23334.

■ తిరుపతి, కొర్లగుంట శ్రీవారి హైస్కూల్ దగ్గర 16x57=25.5 అం. పడమర ముఖంగల ఇల్లు అమ్మకమునకు కలదు. ధర: 62 లక్షలు, ✆ 94402 44853.

■ అంకుర హాస్పిటల్ దగ్గర,కొరమేను గుంట, తిరుపతి,2 BHK 1200 Sft ఈస్ట్ ఫేసింగ్, కార్ పార్కింగ్, తుడా అప్రూవల్ గల న్యూ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును.9849959305, 9052674774.

LEASE
■ తిరుపతి ఖాదీ కాలని శివశక్తి కళ్యాణ మండపం దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ నందు అన్ని వసతులు కల్గిన 2 బెడ్‌రూం ఇల్లు Leaseకి ఇవ్వబడును. 95730 66127.

■ Godown for Lease. చిత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్, RLN కళ్యాణ మండపం ప్రక్కన 40x90 చ.అ. గోడౌన్ ఫస్ట్ ఫ్లోర్, గ్రౌండ్ ఫ్లోర్‌లో విడివిడిగా బాడుగకు కలదు. 9652354446.

■ నాయుడుపేట పాత MRO ఆఫీసు ఎదురుగా దక్షిణం 60ft రోడ్డుకు 59 అడుగుల వెడల్పు మరియు ఉత్తరం 30ft రోడ్డుకు 78అడుగుల వెడల్పుతో 66అం॥ల కార్నర్ Plot లో బ్యాంకులకు,ఆఫీసులకు, సూపర్ మార్కెట్‌లకు గాని, ఇతర షోరూంలకు అనుకూలంగా కట్టి లీజుకు ఇవ్వబడును. సంప్ర: 8500283085.

LEASE / RENT
■ తిరుచానూర్ రోడ్డు జయనగర్ రోడ్డు నెం.1 లో 35సం. నడుపుతున్న విద్యా సంస్థకు లీజుకు గాని, బాడుగకుగాని, అమ్మకమునకు గాని ఇవ్వబడును. 7207273333, 7207275555.

PLOTS FOR SALE
■ విద్యానగర్ కాలనీకి అతి సమీపంలో ఇంటి ప్లాట్ అమ్మబడును. వెంటనే సంప్రదించండి, తిరుపతి, సెల్: 7075488678.

■ చిగురువాడలో 52 అంకణముల విస్తీర్ణం గల వెస్ట్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. కావలసినవారు సంప్రదించండి సెల్: 99084 23334.

■ తిరుపతి బస్‌స్టాప్ నుండి 6K.M.నేరుగా రామచంద్రాపురం వెళ్లే రోడ్‌లో గల CPR, విష్ణు ప్రియ విల్లాస్ & కార్పొరేట్ అకార్డ్, ఢిల్లీ పబ్లిక్, వెరిటాస్ సైనిక్ స్కూల్స్, ప్రముఖ Gate, Emeralds, శ్రీచైతన్య కాలేజీల సమీపాన C.రామాపురం వద్ద 100Feets రోడ్డుకు ఆనుకొని, 100%వాస్తు, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిసిటీ, డ్రైనేజీ, అందమైన మొక్కలు,Arch,BTరోడ్స్‌తో Tuda అప్రూవల్ లేఅవుట్స్‌లో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్అమ్మబడును. 9505502346.

■ రేణిగుంట వద్ద హైవేకి ఆనుకొనిన గజలక్ష్మి లేఅవుట్ నందు యోగానంద ఇంజినీరింగ్ కాలేజ్ ప్రక్కన అప్రూవల్ కాబడిన ప్లాటు నెం. 342 ఈస్ట్ అమ్మబడును. ఫోన్: 9700458265, 9848257090

■ కూరపాటి లేఔట్ నందు మున్సిపాలిటీ అప్రూవల్ గల 58 అంకణాల ప్లాటు (ఈస్ట్ ఫేసింగ్) అమ్మబడును. రెడ్డి భవన్ ఎదురుగా, మంగళం రోడ్, తిరుపతి. ✆ 97014 25835

■ DTCP Approved 2012 Layout on Main Road, Few Prime Plots 30/60 Ankanams Outright Sale Immediately Backside IISER & Near IIT, Yerpedu, 9741077440.

■ తూర్పు ముఖం, తుడా అప్రూవ్డ్, 80 అం.లు కలెక్టర్ ఆఫీస్ దగ్గర, చెన్నై-బెంగళూరు హైవే దగ్గర, తిరుచానూరు, తిరుపతి, అం. 1 లక్ష ✆ 9154909141.

■ తిరుపతి,రామానుజపల్లికి గొల్లపల్లికి మధ్యలో, 150 బైపాస్ దగ్గర నాయుడు ఇండ్ల వద్ద 34x55 ఈస్ట్ ఫేస్ రెసిడెన్షియల్ ప్లాట్ అమ్మబడును. 79815 78804, 83743 85226.

40 ఎకరాల లే అవుట్ మార్కెటింగ్‌కి ఇవ్వబడును.
నెల్లూరు, కాకుపల్లి సెంటర్, ముత్తుకూరు రోడ్‌లో క్లబ్ హౌస్, సి.సి.రోడ్లు, కాంపౌండ్ వాల్, వాటర్ ట్యాంక్, 90% డెవలప్‌మెంట్ పూర్తయిన గేటెడ్ కమ్యూనిటీ విల్లా ప్రాజెక్ట్ లే అవుట్ మొత్తంగా గాని, విడివిడిగా గాని మార్కెటింగ్‌కి ఇవ్వబడును.
సంప్రదించండి
95509 87777

■ తిరుపతి, పోస్టల్ కాలనీ నార్త్‌ఫేస్ ప్లాట్ నెం.11, 33x52 33 అడుగుల రోడ్ కి మంచి రెసిడెన్షియల్ ఏరియాలో రెడీ కన్‌స్ట్రక్షన్ ప్లాట్ అమ్మబడును.96768 47963.

TO-LET
■ తిరుపతి,రేణిగుంట రోడ్డులో Royal Enfiled షోరూం ప్రక్కన 2800 Sqft గ్రౌండ్ ఫ్లోర్, 1st ఫ్లోర్ 2800 Sqft గల బిల్డింగ్ కమర్షియల్ పరంగా, బ్యాంకులకు, షోరూంలకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9441044164.

■ తిరుపతి,రామాపురం రోడ్డు, Beverly Hills, విల్లా నెం.20 4 BHK, సోలార్ వాటర్, ఇంటీరియర్స్, మస్కిటోనెట్ అన్ని సౌకర్యాలతో కలవు. Rent:29,000, 9849194506, 7093413469.

■ లీజు 15000 Sft. పాఠశాల భవనం, G+2, 8000 sft. గ్రౌండ్, శ్రీరామ్ నగర్ కాలనీ, పానగల్, శ్రీకాళహస్తి. ఫోన్ : 9848166145

WANTED
■ తిరుపతి, తిరుపతి పరిసర ప్రాంతాలలో 120 to 200 అం. కావలెను. డెవలప్‌మెంట్ కొరకు ప్లాటు ఇవ్వదలచినవారు సంప్ర: 9700370552, 9515661900.

■ Wanted Plot or House. తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కానీ లేదా నూతనంగా నిర్మించిన ఇల్లు గాని ఆఫీస్ కానీ (తుడా అప్రూవల్) వెంటనే కావలెను. ✆ 888 560 4627.

■ ఎర్రనేల భూమి కొనుటకు కావలెను. నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూల్ జిల్లాలలో, తక్కువ ధరలో 50 నుండి 500 ఎకరముల వరకు భూమి కావలెను. ✆ 81212 66239

Services

FOR SALE
■ కొత్త కంప్యూటర్లు 16వేల-35వేల వరకు. 1సం. వారంటీతోఉద్యోగస్తులకు,ITపేయర్స్‌కి50%ఇన్‌స్టాల్‌మెంట్స్,సెకండ్స్‌కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ అమ్మబడును.సర్వీసింగ్ చేయబడును.పాతవి అప్‌గ్రేడ్‌కొనబడును.S.V.కంప్యూటర్స్,తిరుపతి, 8317509381.

బంగారం కొనబడును
■ బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

OLD AGE HOME
■ శ్రీ పద్మావతి వృద్ధాశ్రమము, అలిపిరి రోడ్డు, తిరుపతి, పుట్టినరోజు,పెళ్ళిరోజు, పెద్దల జ్ఞాపకార్థం రోజు, అన్నదానం చేసి చరితార్థులు కండి, వృద్ధాశ్రమం నిర్మాణంలో దాతల పేర్లు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం గదులపైన పేరు వేయబడును. వృద్ధాశ్రమాలకు బియ్యము, నిత్యావసర సరుకుల వితరణ చేయు వారికి ఆదాయపు పన్ను సెక్షన్ 80జి, ప్రకారం మినహాయింపులు కలవు. సంప్రదించండి: 9666045442, Mother Theresa Girijana Seva Trust, UBI A/c No. 181911100001024, IFSC Code: UBIN: 0818194.

■ Dr.BR Home Care Services, 24/7, చిన్న పిల్లలను, వృద్ధులను, బెడ్‌పై వున్న పేషెంట్స్‌ను చూసుకొనుటకు మగ/ఆడ Exp. కేర్ టేకర్స్‌ను పంపబడును. 9704415166.

ASTROLOGY
■ ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ నేర్పబడును. తేది.12-02-23. ఫోన్ : 89866 66659, www.icasindia.org

BUSINESS SERVICE

BUSINESS OFFER
■ మంచి ఆదాయంతో పాటుగా గుర్తింపు, గౌరవం మరియు Work Satisfaction కోసం వెతుకుతున్న ఉత్సాహవంతులకు ఒక చక్కని అవకాశం. వివరాలకై సంప్రదించండి. 9392364542

■ LARGE SCALE FDI FUNDS Hits from 8CR & Above @ 4% P.A Against Property, Industries, Business, Shares, Mega Projects, Real Estates, Educational Groups pH 9733522923

MARRIAGE CONSULTANCY
వధువు కావలెను
■ బలిజ 2nd మ్యారేజ్/ 27 Yrs/5'.11"/ పిల్లలు లేని సాఫ్ట్‌వేర్ వరునకు 1st, 2nd మ్యారేజ్ అయిన వధువు కావలెను. సంప్రదించండి: 6301762178.

■ రెడ్డి 29yrs/5'.11"/ బిజినెస్ చేస్తూ సం.కు 10 లక్షలు సంపాదిస్తూ 2 కోట్ల ఆస్తి గల వరునకు రెడ్డి, యాదవ కులంలో కుజ దోషం కల్గిన వధువు కావలెను. ✆ 7893470717.

HEALTH CARE

CARDIOLOGY
■ డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజి),ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెచికిత్స,2Dఇకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఐసియూ సేవలు. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183.

CHEST PHYSICIAN
■ డా॥సి.తిరుమల,MD(చెస్ట్)శ్రీజగన్నాథ్‌అలర్జీ & చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు. ఆస్మా, ఆయాసం, దగ్గు, TB, కోవిడ్ సమస్యలకు సంప్రరెడ్డి &రెడ్డి కాలని,తిరుపతి, 9441174811.

■ డా॥ ఎస్.సుబ్బారావు, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర కేసులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.అలర్జీ & చెస్ట్ హాస్పిటల్,రెడ్డి&రెడ్డి కాలని,కళ్యాణ్ జ్యువలరీ వీధి,తిరుపతి. 0877-2254208, 9441486168.

DIABETOLOGIST
■ డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, అత్యాధునిక ల్యాబొరేటరి, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటీస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

■ షుగర్,నరాలు, రక్త పరీక్షలుప్రతిరోజు 12 -3P.M వరకు100లకే చేయబడును. డా.వి.కోటేశ్వర రావు, తిరుపతి,డయాబెటిస్‌సెంటర్,భవానీనగర్,Opp. ఆంజనేయస్వామిగుడి,TPT, 984924 7061,2288555.

■ డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., సీని యర్ ఫిజీషియన్ & షుగరు వ్యాధి నిపుణురాలు, జ్వరములు, డయాబెటిస్ (షుగర్), బి.పి, థైరాయిడ్, శ్వాసవ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులకు,గర్భిణీ స్త్రీలకు వచ్చు మెడికల్ వ్యాధులకు చూడబడును. హర్షితహాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2251116, 2255357, 9849184990.

DIAGNOSTIC CENTER
■ మెడిడయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్, లివర్, కిడ్నీ,జ్వరాలకు హార్మోన్లు, విటమిన్లు, రక్త, మూత్రపరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఇకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలవు. 9666138962.

EYE CARE CENTRE
■ డా.P.A.S.చలపతిరెడ్డి ,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మదురై),Bangalore, Hyd, చెన్నైలో ప్రత్యేక శిక్షణపొందినారు.(Govt. Eomp's రీఇంబర్స్‌మెంట్Insurance&(EHS)ఆరోగ్యశ్రీ 2280488, 9849012366,Time:9.30A.M-8P.M.

GASTROENTEROLOGIST
■ డా. S.హరినాథరెడ్డి, M.S, FMAS., FAIS., సీనియర్ ల్యాపరోస్కోపిక్&జనరల్‌సర్జన్,ఎన్‌డోస్కోపిస్ట్ ,కడుపునొప్పులు,అపెండిక్స్,గాల్‌బ్లాడర్ లో రాళ్ళు,హెర్నియా,హైడ్రోసీల్, థైరాయిడ్,రొమ్ముగడ్డలకు, గర్భాశయ & అండాశయ గడ్డలకు, డయాబెటిక్ ఫుట్ (పాదముల)సమస్యలన్నింటికి చికిత్స & ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

NEUROLOGIST
■ డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ, నడుము,కండరాలునొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీకేర్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

RHEUMATOLOGY
■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.

Wanted

■ తిరుపతిలోని బ్రాహ్మణ సంస్థకు డ్రైవర్‌గా పనిచేయుటకు బ్రాహ్మణ సోదరులు కావలెను. జీతం: నెలకు 15,000/-, Age: 25 to 40yrs, సంప్ర: 9666027787.

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీం లీడర్స్, PRO's & డ్రైవరు కావలెను. అ: 10th Any డిగ్రీ, MBA సెల్: 9676803336, 9676123857

■ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీలో ANM/ GNM/B.Sc నర్సింగ్ స్టాఫ్ కావలెను.ఆకర్షణీయమైనజీతం,సంప్ర.DBRహాస్పిటల్ వెనుక,కొర్లగుంట,తిరుపతి. 9704760706, 0877-2225550

■ తిరుపతిలో అర్జెంటుగా పనిచేయుటకు Pharmacist (Female), Nurses, Receptionist కావలెను. Q: Any Degree, Exp: Min 3 yrs. Cell: 9701586305, 8331090555

■ తిరుపతి తిరుచానూరు రోడ్డులోని భవిష్య డెకర్స్ షోరూం నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్,సేల్స్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 9966578757, 8885578757.

■ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన స్త్రీ, పురుషులు, హౌస్‌కీపింగ్(స్త్రీలు),సెక్యూరిటీగార్డ్స్,సూపర్ వైజర్స్,ఫీల్డ్‌ఆఫీసర్స్,Bajajఎలక్ట్రానిక్స్(ఆఫీస్ బాయ్స్) & RTC అటెండర్స్ కావలెను. 7396016024.

■ చదువుకొని ఉద్యోగం లేదని బాధపడు స్త్రీ, పు॥ లకు హోటల్ లలో దోసె మొ॥ పనులు చేయుటకు నేర్పించి పని ఇవ్వబడును. కష్ట పడి పనిచేయువారు కావలెను. ✆ 9182307077.

■ పావని మల్టీస్పెషాలిటి క్లినిక్‌నందు పనిచేయుటకు ANM, GNM నర్సులు కావలెను. కొర్లగుంట పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 98496 46866.

■ బ్యాంక్స్ యొక్క ఏజెన్సీ తిరుపతిలో బిజినెస్ , పర్సనల్ లోన్స్ టెలి మార్కెటింగ్ చేయుటకు 30 మంది టెలీకాలర్స్ కావలెను.Q:డిగ్రీ,జీ: 10K +ఇన్సెంటివ్స్, పనివేళలు:9.30-6, 7666676689.

■ స్పాట్ జాయినింగ్ తిరుపతి, రేణిగుంట, తిరుమలలో ప్రభుత్వ సంస్థల నందు అవుట్ సోర్సింగ్ ద్వారా అటెండర్స్, సూపర్‌వైజర్స్, కంప్యూటర్ Op. జాబ్స్ కలవు. Age: 18 to 35 జీ:18000 to 22000 సెల్: 8297822999

■ ప్రకృతి ఇన్‌ఫ్రాలో పని చేయుటకు, లేడీ టెలికాలర్స్, సివిల్ ఇంజనీర్స్ జూ.అకౌంటెంట్, ఆఫీస్ బాయ్ సెక్యూరిటీ గార్డ్ కావలెను. సంప్ర: రామానుజ సర్కిల్, SBI U/s 2nd ఫ్లోర్, తిరుపతి ఫోన్ : 0877-2222005/06, 9741163131

■ Wanted Receptionists, Accountants (B.Com), Clerks & Supervisors. Qlf: Any Degree, Fluency in English & Telugu, Computer Skills. Contact: Sri Mathrudevi Viswa shanthi Ashram, Penchalakona, Rapuru (M), SPSR Nellore Dist. Ph: 97051 86006. Email Resume to: smvatrust12@gmail.com

■ Wanted Teachers Primary Sal: 12 K to 15K, Higher 15K to 25K, Olympiad & IIT Campus, Mangalam, Tirupati, Fluency in English is must, Spot Appointment, ✆ 9492056843.

■ తిరుపతి-ప్రముఖ మార్ట్‌మోని నందు పని చేయుటకు మహిళలు కావలెను. Sal: 12000/- నుండి 15000/- Data Entry మరియు Service కావలెను. ఫోన్: 8790782827, 8686888202

■ శ్రీ వేంకటేశ్వర Internet & Xerox Shop కు DTP, Project Work, Lamination, Binding, Scaning, Internet online Service లో అనుభవం గల Assistant కావలెను. జీ: 10 వేలు Cell: 9959041304 తిరుపతి

■ ప్రముఖ కంపెనీల పని చేయడానికి Super wisers, Sales and Collection boys కావలెను. Salary: Rs. 20000 Location - Tirupati. Cell: 9133857101

■ రియల్ ఎస్టేట్ కంపెనీలో తుడా అప్రూవల్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ అడ్వైజర్స్, ఆఫీసర్స్, మేనేజర్స్ కావలెను. జీ: 10-20వేల వరకు+కమీషన్. 9533763135.

■ Dr.BR Home Care కు ఏ బాధర బంధీలేని ఆడ, మగ కేర్ టేకర్స్ కావలెను. ఉచిత భోజన వసతి, జీతం: 13,000 to 20,000/-. 82971 32006.

■ Heavy లైసెన్స్ కల్గిన డ్రైవర్లు, ప్రభుత్వ సంస్థలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేయుటకు కావలెను. జీతం: 23,000, సంప్ర: 82 977 97 197.

■ Wanted Medical Lab Technicians (Q: DMLT/B.Sc MLT) Preferable Experience, Salary Negotible, Reddy& Reddy Colony, Tirupati, ✆ 9246999571, 7396020931.

■ ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ నందు లారీ నడుపుటకు అనుభవం కల్గిన హెవీ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. సంప్రదించండి సెల్: 7569265562.

■ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తిరుపతి జిల్లాలోని గూడూరు, సూళ్ళూరుపేట మరియు వెంకటగిరి బ్రాంచీలలో మార్కెటింగ్ & రికవరి ఎగ్జిక్యూటివ్స్‌గా పని చేయుటకు MBA/డిగ్రీ అర్హత కల్గిన 21సం॥ల నుండి 28సం॥ల లోపల యువకులు కావలెను. జీతం: 18000+ ఇన్సెంటివ్స్+ టూ వీలర్ మస్ట్. srinivasa. rao2 @shriramfinance.me సంప్రదించండి: 8100848472,7780596834,8963260442.

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899

■ నెల్లూరు,ఒంగోలు మరియు తిరుపతి Eicher Generators నందు సర్వీస్ టెక్నీషియన్స్ కావలెను.అర్హత: ఐ.టి.ఐ, డిప్లమో. బయో డేటా వివరములు vnnpower-solutions @gmail కు పంపగలరు.

■ శ్రీ పాండురంగ మెగా ఐస్ క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు)లో వ॥గో॥ పాలకొల్లులో లో పనిచేయుటకు హెల్పర్స్ యువకులు కావలెను. (ఫ్యామిలీ అయినా వసతి కలదు) జీతం+వసతి+భోజనం+ టీ.స్‌.టీ ఫ్రీ, ఫోన్: 9949821378

■ For a Factory @ Nagari (AP), So-well experienced Ex-Ser/Civil with good working Knowledge. ASO & Guards Qly: Graduate/SSLC. Salary as per MW act, 8 hours Duty with weekly off. Age: 30-50, Free Accommodation & Canteen available. Ph: 9840731203, 7358188113.

■ ప్రముఖ మార్ట్‌మోని నందు పనిచేయుటకు అనుభవం కల్గిన మహిళలు కావలెను. జీతం: 18,000, సంప్రదించండి సెల్: 9000939738.

■ Airport Ground Staff &Ground Handling, Ramp Services Loaders Available, S:15 to 22K P.M, Q:10th, Inter, Any Degree P/F, Diploma, ITI Required, ✆ 8712390905.

■ Wanted Teachers for Pre Primary, Primary and Higher Classes (All Subjects) & Coordinators in a reputed School of Renigunta. ✆ 9032008952.

■ Wanted Experienced Sales Executive Required to works at Auto Showroom in Tirupati, Contact Cell: 8712390555.

■ Wanted Receptionist with Computer Knowledge and Front Office Executive Office, Reddy & Reddy Colony, Tirupati, 9030967624, 7396020931.

■ లాడ్జిలో పనిచేయుటకు మేనేజర్ కావలెను. సంప్రదించండి: శ్రీ వైకుంఠం డీలక్స్ లాడ్జి, రైల్వే స్టేషన్ రోడ్డు, తిరుపతి, సెల్: 94415 31290.

■ టెలికాలర్స్ & ఫీల్డ్ స్టాఫ్ కావలెను. Sal : 10 to 12 K + Incentives. Qualification: ఇంటర్ / డిగ్రీ. Age : 30 సం॥లోపు, భవాని నగర్, తిరుపతి. సెల్ : 95054 78611.

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646.

■ మీ ఇంటి వద్దనే ఉంటూ, చేతి వ్రాత ద్వారా ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ రాయుటకు స్త్రీ / పురుష అభ్యర్థులు 12మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్: 72074 45296

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901.

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr, Q: 5th- డిగ్రీ, 10-30 వేల జీతం, భో+రూ ఫ్రీ, Hyd, Ph: 7995984445

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 16K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 7569955551, 9848571888.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ.: 90/-
CONTACT : 9440166091, 9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులకు కోరిక మేరకు. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.